ప్రజాశక్తి
గురువారం 8 ఫిబ్రవరి 2024
5
అల్లూరి సీతారామరాజు

తాగునీటి బోరు బాగు చేయరూ...

ప్రజాశక్తి- డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని ఎగువ వీధి సరోలు చర్చి ఎదురుగా నిర్మించిన తాగునీటి బోరు మరమ్మతు గురవడంతో ఆ వీధి గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు నాలుగు ,ఐదు నెలల నుంచి మరమ్మతుకు గురైన మరమ్మత్తు చేపట్టడంలేదు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం అవుతుండడంతో తాగునీటికి మరింత ఇబ్బంది పడాల్సి వస్తుందని, తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మత్తుకుడైన తాగునీటి బోరును మరమ్మత్తు చేసి వినియోగంలో తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మరమ్మతుకు నోచని బోరు

సిహెచ్‌డబ్ల్యులు, ఆశా వర్కర్ల చలో విజయవాడ నేపథ్యంలో..

ప్రజా సంఘాల నేతల గృహ నిర్బంధం

అరకులోయలో ఉమా అరెస్టు

అనంతగిరిలో గంగరాజుకు నోటీస్

ప్రజాశక్తి -విలేకర్ల బృందం

సిహెచ్‌డబ్ల్యులు, ఆశా వర్కర్ల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమం నేపథ్యంలో ఆ కార్యక్రమానికి వెళ్లొద్దంటూ సిఐటియు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులకు పోలీసులు బుధవారం గృహ నిర్బంధం చేశారు. పలుకోట్ల నోటీసులు అందజేశారు.

అరకులోయరూరల్:ఆశా వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని చలో విజయవాడకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో అరకువేలి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావులను బుదవారం ఉదయం 5 గంటల నుండి బయట వెళ్లకుండా ఇంట్లోనే పోలీసులు గృహ నిర్బంధం చేశారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ,. ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకుండా సిఐటియు, గిరిజన సంఘం నాయకులను గృహ నిర్బంధం చేయడం సరికాదన్నారు.చిత్తశుద్ధి ఉంటే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.

హుకుంపేట: మండలంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాపుల క్రిష్ణారావు, గిరిజన మహిళా సంఘం నాయకురాలు హైమావతిలను వారి ఇండ్ల వద్ద స్థానిక పోలీసులు గృహ నిర్బంధం చేశారు.నిర్బందించడం హేయమైన చర్య అని నాయకులు తెలిపారు. నిర్బందాలతో ఉద్యమాల్ని అడ్డుకట్ట వేయడానికి పూనుకోవడం తగదన్నారు.

పెదబయలు : పెదబయలులో సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబును ఉదయం 5 గంటల సమయంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా సన్నిబాబు మాట్లాడుతూ, ప్రజా సంఘం నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల గత 30 సంవత్సరాల నుండి గ్రామాల్లో వైద్యం అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి శ్రమను గుర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఉద్యోగ భద్రత కల్పించి, జనాభాకు తగ్గట్టుగా మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

జెడ్పిటిసి రంగరాజును అడ్డగింత

అనంతగిరి:తమ ఆశా సిహెచ్ డబ్ల్యూ ల సమస్యలు పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని లో భాగంగా స్థానిక సిపిఎం జెడ్పిటిసి దీసరి ,గంగరాజు కు స్థానిక పోలీసులు బుధవారం అడ్డగించి నోటీసులు జారీ చేసి అడ్డుకున్నారు అనంతరం గంగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పోరాటాలను అధిగమించే తరుణంలో పోలీసుల నిర్బంధలు , లాఠీచార్జులు, కేసులకు, ఉద్యమాలను ఆపలేరని పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం సాధ్యం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిర్బంధ ఖండాలు విధించిన ప్రజా కార్మికుల సమస్యలు పట్ల నిరంతరం పోరాటం ఉదతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు

సిఐటియు నేతలకు పోలీసు నోటీసులు

ప్రజాశక్తి- విఆర్.పురం:ఆశా వర్కర్ల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమం నేపథ్యంలో ఆ కార్యక్రమానికి వెళ్లొద్దంటూ సిఐటియు నాయకులకు పోలీసులు బుధవారం నోటీసులు జారీ చేశారు. విఆర్.పురం మండలం రేఖపల్లిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణకు పోలీసులు నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న ఆశాలను నిర్బంధించడం, నోటీసులు జారీ చేయడం దారుణమన్నారు.

సీలేరు : ఆశా వర్కర్ల ఆందోళన కార్యక్రమానికి చలో విజయవాడ వెళ్ళవద్దని జీకే వీధి పోలీసులు ఆంక్షలు విధించారు. జీకే వీధిలో సిఐటియు నాయకులు జి.సత్యనారాయణకు బుధవారం పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో బుధవారం మాట్లాడుతూ ఆశా వర్కర్లు హక్కుల కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ద్వారా ఈ అణచివేయడం దారుణమన్నారు.

అక్రమ అరెస్టులకు సిఐటియు ఖండన

రంపచోడవరం : ఆశా కార్మికులను ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ విజయవాడలో ధర్నా చేయడానికి వెళ్తున్న వారిని నిర్బంధించడం, అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించి పోలీస్ నిర్బందాలు అపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

పెదబయలులో సన్నిబాబు అరెస్టు

హుకుంపేటలో కృష్ణారావు, విఆర్‌పురంలో సత్యనారాయకు నోటీసులు

అక్రమ అరెస్టులు: సిపిఎం

పాడేరు: సిహెచ్‌డబ్ల్యులు నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనరస ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులతో ఉద్యమ ఆపలేరని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు బొండ సన్నిబాబు తదితరులను గహ నిర్బంధించడం జగన్ ప్రభుత్వానికి తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గం నుండి తీవ్రమైన ప్రతిఘటన ఉంటుందని, ఆదివాసి హక్కులు, చట్టాలు కాలరాస్తూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు.

పోలవరం నిర్వాసితులకు

న్యాయం జరిగే వరకూ పోరాటం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - కూనవరం, విఆర్. పురం

పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం అన్నారు. అసమానతలులేని అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం కూనవరం గ్రామం నుంచి టేకులబోరు వరకూ కరపత్రాలు పంచుతూ ప్రజలను చైతన్యవంతం చేశారు. ప్రజా నిధి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుతో నిర్వాసితులు సర్వం కోల్పోయారన్నారు. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసలు పట్టించుకోవడం లేదని తెలిపారు. విద్యావంతులైన యువతీ, యువకులకు ఎటువంటి ఉపాధీ చూపలేదన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలకు ప్రాజెక్టు నిర్మాణం తప్ప నిర్వాసితులు కానరావడం లేదన్నారు. నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని సిపిఎం పోలవరం పోరుకేక పాదయాత్రను 14 రోజులపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వాన నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫలితంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కొద్దిరోజుల కిందట సానుకూలంగా స్పందించినప్పటికీ తర్వాత కాలంలో ఆచరణలో తీవ్ర జాప్యం ప్రదర్శించడంపై మండిపడ్డారు. కొద్ది రోజుల క్రితం వచ్చిన తుపాను వల్ల కూడా పోలవరం నిర్వాసితులు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఎటువంటి సాయమూ అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎక్కడికక్కడ స్పందిస్తూ తమ పక్షాన సిపిఎం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. తమ కష్టాలను నాయకులకు చెప్పుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, నాయకులు తాలూరి శ్రీనివాసరావు, ఈశ్వర్, సత్యనారాయణ, సర్పంచులు వెంకమ్మ, నాగమణి పాల్గొన్నారు.

సిపిఎం నాయకులకు విరాళం అందిస్తున్న పోలవరం నిర్వాసితులు

పేదలకు న్యాయం జరిగే విధంగా సహాయపడాలి

లా విద్యార్థులకు ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే సూచన

ప్రజాశక్తి-రంపచోడవరం

న్యాయ విద్య పూర్తయిన తరువాత కోర్టులో పేద, బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా సహాయపడాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే లా విద్యార్థులకు సూచించారు. కాకినాడ పిఎస్ఆర్ లా విద్యార్థులు ఏజెన్సీ చట్టాల తెలుసుకొనేందుకు బుధవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఒ సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు, ఉత్తర్వులు ఏర్పాటు చేశాయని తెలిపారు. ఏజెన్సీ గిరిజనుల కోసం భూములపై 1917లో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక చట్టం చేసిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1959లో ఏజెన్సీ భూములపై మోడిఫికేషన్ తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. ఏజెన్సీలో ఉన్న భూములను గిరిజనుల మధ్య మాత్రమే కొనుగోలు అమ్మకాలు జరగాలని, ఐటీడీఏ అనుమతితో రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చుని తెలిపారు. ఇక్కడి భూ తగాదాలపై ఐటీడీఏ పరిధిలోని మొబైల్ మెజిస్ట్రేట్ ద్వారా జడ్జిమెంట్లు ఇవ్వవచ్చని, ఇక్కడ సబ్ జడ్జిలుగా సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారులు ఉంటారని తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల సివిల్ కేసులు కూడా పరిష్కరించవచ్చున్నారు. విద్య, వైద్యం, రహదారులు, వివిధ రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా ఐటీడీఏ పనిచేస్తుందని తెలిపారు. రంపచోడవరం మొబైల్ మెజిస్ట్రేట్ జాన్ రాజు మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు పరిధిలోని 11 మండలాల్లో గిరిజనుల భూ సమస్యలపై జడ్జిమెంట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పిఎస్ఆర్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత, 50 మంది లా విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటిడిఎ కార్యాలయంలో కాకినాడ పిఎస్ఆర్ లా కాలేజీ విద్యార్థులతో ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

పోలింగ్ కేంద్రాలను సందర్శించండి

కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దారులు స్వయంగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కొత్తగా బదిలీపై వచ్చిన పాడేరు డివిజన్ 11 మండలాల తహశీల్దారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలలో పాల్గొంటున్న అభ్యర్థుల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. మీడియాలో ప్రచురిస్తున్న ప్రకటనలు, కరపత్రాలు, గోడ పత్రికలు, ప్రసార మాధ్యమాలలో ప్రకటనలను తప్పని సరిగా పరిశీలించి ఖర్చులను గుర్తించి నమోదు చేయాలని చెప్పారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేసారు. జోనల్, బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావన, ఐటిడిఏ .పిఒ అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎన్డీసిలు పి.అంబేద్కర్, వి.వి. ఎస్. శర్మ, తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

నుర్మతిలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి -జి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా మావోయిస్టు ప్రభావ ప్రాంతమైన నుర్మతి ఏఓబిలో పోలీసులు ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సిఆర్పిఎఫ్ సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా నుర్మతి సిఆర్పిఎఫ్ సిఒ రాజేష్ పాండే సూచనల మేరకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. .ఇందులో భాగంగా నుర్మతి పంచాయతీ నుండి 6 జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ టోర్నమెంట్ విన్నర్‌గా వాకపల్లి టీం, రన్నర్‌గా కొత్తదొడ్డు జట్లు గెలుపొందాయి. గెలుపొందిన టీమ్‌లకు ట్రోఫీతో పాటు వాలీబాల్, నెట్, క్రీడాకారులందరికీ టీ-షర్టు, అందజేశారు.ఈ పోటీల్లో పాల్గొన్న అన్ని టీములకు వాలీబాల్ నెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ సూరిబాబు, కమాండెంట్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, మాడుగుల సీఐ రమేష్, ఎస్పై ఎ.శ్రీనివాస్‌రావు సిఆర్పిఎఫ్ జవాన్లు , తదితరులు పాల్గొన్నారు.

చీడివలసలో తాగునీటి ఎద్దడి

-అవస్థలు పడుతున్న పివిటీజీలు

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని మారుమూల పెద్దకోట పంచాయతీ చీడివలస గ్రామంలో దాహం కేకలతో పివిటీజీ ఆదిమజాతి గిరిజనులు తాగునీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను 2021 సంవత్సరంలో బోరు ఏర్పాటు చేశారు. అనంతరం కరెంటు మోటార్ బిగించి గ్రామంలో ఉన్న 50 కుటుంబాలకు ఇంటింటా కుళాయి ట్యాప్‌లు బిగించాల్సి ఉంది. సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే కాంట్రాక్టర్ పనులు తెలిపి వేశారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ఏర్పాటు చేసిన బోరుకు విద్యుత్ కరెంట్ మీటర్ బిగించి తాగునీటి సరఫరా చేయాలని ఆదిమజాతి గిరిజనులు కోరుతున్నారు.

గెడ్డలో నీటిని తోడుతున్న మహిళలు

ఎస్‌టి నకిలీ సర్టిఫికెట్లు రద్దుచేయాలి

ప్రజాశక్తి -అరకులోయ రూరల్:

నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లు రద్దు చేయాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ మండల కన్వీనర్ సమర్డి గోపాల్ డిమాండ్ చేశారు. బుదవారం అరకువేలిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ., నకిలీ ఎస్టి సర్టిఫికెట్ల రద్దు చేయాలని ఈనెల 9న శుక్రవారం అరకులోయ పట్టణంలో జరగనున్న భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివాసి జేఏసీ అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని గోపాల్ తెలిపారు. నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో ఆదివాసులకు దక్కవలసిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గిరిజనేతరులకు దక్కుతున్నాయన్నారు. అంతే కాకుండా రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలువారు పొందాలని చూస్తున్నారనీ అన్నారు. కొత్తగా నమోదు అవుతున్న వారిని మౌఖిక ఆధారాలు కాకుండా లిఖిత ఆధారాలు ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో ఎస్టీలగా చలామణి అవుతూ ఆర్థిక రాజకీయ పలుకుబడిన ఉపయోగించి ఆదివాసులపై పెత్తనం ఎక్కువైందన్నారు. ఇటీవల కాలంలో సుంకరమెట్ట పంచాయతీ బంగ్లావలస గ్రామంలో కార్తీక రాజకిరణ్ కుటుంబ సభ్యుల వ్యవహార శైలే ఇందుకు నిదర్శనమని అన్నారు. బంగ్లావలస ఆదివాసులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఏజెన్సీలో అనేక గ్రామాలలో ఎదురవుతున్నాయన్నారు.శుక్రవారం అరకులోయలో చేపట్టనున్న ర్యాలీలో గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ మండల కో కన్వీనర్ ఎల్ మహదేవ్,రామ్ మండల కార్యవర్గ సభ్యులు చందర్, బుద్ధు, పి అంజి రావు, కె చిట్టి బాబు, నాగేంద్ర పాల్గొన్నారు.

త్వరలో పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం

- విజయవాడ విద్యుత్ సౌధ ఎస్ఇ చంద్రశేఖర్
- ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో స్థల పరిశీలన
- సమస్యలపై స్థానికులు, ప్రజాప్రతినిధుల వినతి

పంపు స్టోరేజీ ప్రాజెక్టుకు కేటాయించిన రిజర్వు ఫారెస్టు భూములను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -సీలేరు

స్థానిక జల విద్యుత్ కేంద్ర సమీపంలో పార్వతి నగర్ వద్ద నిర్మించబోయే ప్రాజెక్ట్ పంపు స్టోరేజ్ నిర్మాణ పనులు మరో ఆరు నెలల్లో ప్రారంభం కానున్నట్లు విజయవాడ విద్యుత్ సౌధ ఎస్ఈ (సివిల్) చంద్రశేఖర్ వెల్లడించారు. స్థానిక ఏపీ జెన్కో అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంపు స్టోరేజ ప్రాజెక్టు టెండర్లు ప్రక్రియ పూర్తయిందని, పర్యావరణ అనుమతులు, అటవీశాఖ అనుమతులు రావాల్సిందని, దీనికి దాదాపు ఆరు నెలల సమయం పడుతుందని చెప్పారు. నీటిని స్టోరేజ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ఎంత దోహదపడుతుందన్నారు. ఒక్కొక్క యూనిట్ 150 మెగావాట్లు చొప్పున 9 యూనిట్లు నిర్మించి వాటి ద్వారా 1350 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పగటిపూట సోలార్‌తో వాటర్‌ను హై లెవెల్లో పంపింగ్ చేసుకుని, సాయంత్రం పీక్ అవర్స్‌లో జనరేషన్ మేడ్‌లో పెట్టి విద్యుత్ ఉత్పత్తి చేస్తామని తెలిపారు.

పంపు స్టోరేజీ ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన

ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్మించబోవు పంపు స్టోరేజ్ ప్రాజెక్టు ప్రాంతాన్ని బుధవారం ఏపీ జెన్కో, అటవీ శాఖ అధికారుల బృందం పరిశీలించింది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో టన్నెల్ నుంచి వచ్చిన మట్టిని డంపింగ్ చేయడానికి జొన్నమామిడి సమీప రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ శాఖ కేటాయించిన స్థలంలో ఏపీ జెన్కో వారు వేసిన హద్దురాళ్ళను పరిశీలించారు. ఈ స్థలంలో ఉన్న టేకు ప్లాంటేషన్ మారుజాతి చెట్లుకు ఏ మేరకు నష్టం కలుగుతుందో సిసిఎఫ్ శ్రీకంత నాదరెడ్డి, అటవీ శాఖ సిబ్బందితో చర్చించి అంచనా వేశారు. అనంతరం అటవీశాఖ టింబర్ డిపో వెనుక భాగంలో ప్రాజెక్ట్ నిమిత్తం ఏపీ జెన్కో వారి కేటాయించిన రిజర్వ్ ఫారెస్ట్, శాండు కోరి, పార్వతి నగర్ వద్ద రిజర్వ్ ఫారెస స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిసిఎఫ్ శ్రీకంత నాదరెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏపీ జెన్కో వారికి కేటాయించిన రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న వన్యప్రాణులకు ఏ విధంగా రక్షణ చర్యలు చేపట్టాలనే దానిపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు కోసం రిజర్వ్ ఫారెస్ట్‌లో 215.44 హెక్టార్లు భూమిని కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్, ఎస్ఈ సివిల్ కేకేవి.ప్రశాంత్ కుమార్, ఈఈలు రత్నాకర్, వరప్రసాద్, ప్రభాకర్, డొంకరాయి డ్యామ్ అండ్ పవర్ హౌస్ ఏడిఈ అప్పలనాయుడు, సీలేరు క్యాంపు ఏడిఈ వెంకట మధు, ఏపీ జెన్కో సెక్యూరిటీ అధికారి సూర్య మోహన్, డిఎఫ్ఓ సూర్యనారాయణ, సబ్ డిఎఫ్ బెర్నాడ రాజు, సీలేరు అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనివాసరావు, డిఆర్ఓ సింహాచలం పడాల్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని వినతి

పంపు స్టోరేజ్ నిర్మాణంపై స్థానిక ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని అఖిలపక్ష నాయకులు, స్థానికులు విజ్ఞప్తి చేశారు. అటవీ శాఖ, ఏపీ జెన్కో ఉన్నతాధికారులు జొన్న మామిడి రిజర్వ్ ఫారెస్ట్ స్థల పరిశీలన ముగించుకొని తిరిగి స్థానిక సచివాలయం సమీపానికి రాగా, వారిని కలవడానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. దీంతో స్థానిక పోలీసులు, ఏపీ జెన్కో సెక్యూరిటీ సిబ్బంది వారు వెళ్లకుండా నివారించేందుకు ప్రయత్నించారు. అయితే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యలు తెలిపాలని కోరగా, ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి, సర్పంచ్ దుర్గ, నాయకులు కారె శ్రీనివాస్, ఎన్.తిరుమలరావు, సదరం మారిబాబు, బోర్ర కృష్ణ, ఎన్.బాల తదితరులు సమస్యలను విన్నవించారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే సీలేరులో ఏపీ జెన్కో వారు అద్దె ప్రాతిపదిగిన ఇచ్చిన ఇల్లు మరమ్మతులు చేసుకోవడానికి, ఎలాట్‌మెంట్ స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన అధికారులు ఇళ్ల నిర్మాణం, మరమ్మతులకు జెన్కో అధికారులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పంపు స్టోరేజ్ ప్రాజెక్టు వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగవని తెలిపారు. అనంతరం అఖిలపక్ష నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని చీఫ్ ఇంజనీర్ శ్రీధర్‌కి అందజేశారు.

అధికారులకు విన్నవించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు

తహశీల్దార్‌గా రామ్మోహన్‌రావు బాధ్యతలు

ప్రజాశక్తి-పెదబయలు:మండల నూతన తహశీల్దార్‌గా బి.రామ్మోహన్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వర్తించి బదిలీపై వచ్చానన్నారు. ఎన్నికల సిబ్బంది, ప్రాధికేయుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రంగారావు, ఆర్ సింహాచలం పాల్గొన్నారు.

8న 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-పాడేరు: ఈ నెల 8న శుక్రవారం పాడేరులో జరగనున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని పరిపాలనా పరమైన కారణాలతో రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

రక్తదానం చేస్తున్న ఎస్‌పి తుహిన్‌సిన్హా

అపోహలు వీడి .. రక్తదానం చేయాలి

జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాలతో స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరం బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎల్లప్పన్ సెల్ సోషల్ మీడియా సిఐ సుధాకర్ 27వ సారి రక్తదానం చేశారు. 33 పంచాయతీల సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథులుగా హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రక్తపు నిల్వలు పెంచేందుకు అపోహలు విడనాడి యువకులు, ఉద్యోగులు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పాయంలో ఉన్న రోగులకు, గర్భిణీలకు రక్తహీనత ఉన్న సికిల్ సెల్ ఎనీమియా రోగులకు రక్తం ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో 53 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఓ ఓపిఆర్డి ఎమ్.అప్పలరాజు, రెడ్ క్రాస్ సభ్యులు పి.సూర్యారావు, జిల్లా కోఆర్డినేటర్ లోకేశ్, డాక్టర్ రాజేశ్,పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మండలంలోని గబ్బాడ గ్రామ పంచాయతీ నిరుపేద దళిత కుటుంబాలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని బుధవారం టిడిపి నాయకులు ఆర్డీవో కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అర్హులైనప్పటికీ పేద దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి దరఖాస్తు చేసిన అర్హులైన వారందరికీ జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఈద్రె రాజబాబు, టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు పెట్ల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ మాకిరెడ్డి రాజానాయుడు, టిడిపి ఎస్సీ ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసరావు, రెల్లి సంఘం రాష్ట్ర నాయకులు యర్రంశెట్టి పాపారావు, మాలమహానాడు నాయకులు గాతాడ సహదేముడు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలలో ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రమాబాయి అంబేద్కర్ జయంతి నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి రమణారావు తెలిపారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

అరుకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అభిషేక్

మాట్లాడుతున్న అరకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అభిషేక్

ప్రజాశక్తి-పాడేరు : ఎన్నికల ప్రక్రియలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించనని అరుకు నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ అన్నారు. ఆయన కార్యాలయంలో నియోజక వర్గంలోని సహాయ ఎన్నికల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలను విజయవయంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. సకాలంలో ఓటింగ్ యంత్రాలను, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్లను తహశీల్దారులు స్వయంగా పరిశీలించి లోపాలుంటే సరిచేయాలని చెప్పారు. ఏజెన్సీలో భౌగోళిక, సామాజిక పరిస్థితులు మైదాన ప్రాంతానికి భిన్నంగా ఉంటుందని సానుకూల దృక్పదంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను సహాయక సిబ్బందితో కలిసి పరిశీలించి సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సజావుగా ఓటింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం భవనాలలో ఉన్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట మరుగుదొడ్లు, ర్యాంపుల నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అవసరమైన మేరకు వాహనాలకు ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌సి శర్మ, అరుకు నియోజవర్గం పరిధిలోని తహశీల్దారులు, డిప్యూటీ తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

కొండ కుమ్మర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

మాట్లాడుతున్న సురేంద్ర

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివాసి సాంప్రదాయాలు, భాష, జీవన విధానం , కొండ పోడు వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న కొండ కుమ్మర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె సురేంద్ర, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ డిమాండ్ చేశారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో కొండ కుమ్మర్లు సుమారు 40వేల మంది జనాభా ఉన్నారని, వీరు 1973 ముందు ఆదివాసులుగా ఉన్నప్పటికీ నమోదు ప్రక్రియలో అధికారుల తప్పిదా లతో బీసీలుగా ఉండిపోయారని పేర్కొన్నారు. దశాబ్దాల నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని కొండకొమ్మర్లు ప్రభుత్వాలకు విన్నవించుకుంటూ పోరాటాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పరిగణంలోకి తీసుకోకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పార్లమెంట్లో ఈనెల 6న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బోండో, పోర్జ, కోండ్ పోర్జ, పరెంగిపోర్జ తెగలను షెడ్యూల్ తెగలు ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లు 2024 రాజ్యసభలో మంగళవారం ఆమోదించబడిందని, ఇందులో కొండ కుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అధికార ప్రతిపక్ష పార్టీలు మాట్లాడక పోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కొండ కుమ్మర్లను నమ్మించి మోసగించి ఓట్లు దండు కోవడం తప్ప వారికి న్యాయం చేయలేదన్నారు. కొండకుమర్ల సమస్యపై అధికారంలోకి వచ్చాక చట్టసభల్లో కనీసం నోరు మెదపలేదన్నారు.

పవన్ పోటీచేసే నియోజకవర్గంపై త్వరలోనే నిర్ణయం

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే అంశంపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణెదల నాగబాబు తెలిపారు.బుధవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో జనసేన ఆత్మీయ సమావేశం లో నాగబాబు మాట్లాడుతూ, తాను పోటీ చేసే అంశంపై పార్టీ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రాజన్న వీర సూర్యచంద్ర, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు సతీష్ కుమార్, మున్సిపల్ కౌన్సిల్ అద్దేపల్లి గణేష్ సౌజన్య పాల్గొన్నారు.

పాయకరావుపేట:మండలంలోని గుంట్టపల్లి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు నియోజవర్గ ఇన్చార్జి గేడ్డం బుజ్జి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు మాట్లాడుతూ, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా ఎవరినీ అభ్యర్థిగా నియమించినా కార్యకర్తలు కష్టపడి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో...

పారిశ్రామిక ఒప్పందాల ప్రస్తావన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో విశాఖలో 2023లో జరిగిన పారిశ్రామిక సదస్సుల్లో ఒప్పందాల గురించి ప్రస్తావించారు. నిర్దిష్టంగా విశాఖ జిల్లా ప్రాజెక్టుల ప్రగతి, నిధుల కేటాయింపులపై ఎలాంటి వివరాలు లేవు. అయితే పారిశ్రామిక ఒప్పందాల్లో భాగంగా ఒబెరాయ్ గ్రూప్, నోవాటల్, మే ఫెయిర్ హోటల్స్, రిసార్ట్స్, హయత్ రిసార్ట్స్ వంటి పెట్టుబడిదారులను ఆకర్షించి 117 అవగాహన ఒప్పందాలను ప్రభుత్వం చేసుకుందని వెల్లడించారు. 51,083 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, రూ.3685కోట్లతో 17 ప్రాజెక్టులు అమలవుతూ 7290 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని వెల్లడించారు. రూ.19లక్షల కోట్లు పెట్టుబడుల్లో సగం కూడా అమల్లోకి రాకపోవడాన్ని ప్రభుత్వం ఈ బడ్జెట్ పత్రాల్లో అంగీకరించినట్టయింది. ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును ప్రస్తావించారు తప్ప పనులు ఎంత వరకూ వచ్చాయో వెల్లడించలేదు. దీంతో పాటు రామతీర్థసాగర్, వంశధార, నాగావళి లింక్, హిరమండలం రిజర్వాయర్, గొట్టా ఎల్ఐఎస్, తోటపల్లి రిజర్వాయర్, మహేంద్రతనయ ఆఫ్‌సోర్ రిజర్వాయర్, తాండవ ఎల్ఐఎస్ ప్రాజెక్టులను ప్రస్తావించారు.

వసతి గృహాల మరమ్మతులు చేపట్టాలి

- డివిఎంసి సభ్యులు అప్పలరాజు

ప్రజాశక్తి -కొత్తకోట:ప్రమాద కరంగాను, ప్రాణ భయంగా ఉన్న ఎస్సీ సంక్షేమ వసతి గృహాలను మరమ్మతు చేపట్టాలని అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు కోరారు. బుధవారం రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, వసతి గహం పూర్తిగా శిథిలమై ఉందని, కొన్ని గదులు పెచ్చులు ఊడి పడిపోయి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూలేందుకు భవనం సిద్ధంగా ఉందని అధికారులు గుర్తించాలన్నారు. మూడు మరుగుదొడ్లు పూర్తిగా ఉపయోగంలో లేవని, భవిష్యత్తులో వర్షాలు వస్తే చెరువును తలపించే రీతిలో హాస్టలు ఉందన్నారు. సంక్షేమ హాస్టల్స్ పై అధికారులు ఇలాంటి నిర్లక్ష్యం వహించిన కారణంగానే గొలుగొండ మండలం జోగంపేట హాస్టల్లో విద్యార్థి మృత్యువాత పడ్డాడని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థికి అపాయం జరిగితే వార్డెన్‌పైనే కాకుండా ఏఎస్‌డబ్ల్యూఓ, డి ఎస్‌డబ్ల్యుఓలు కూడా బాధ్యత వహించాలన్నారు. . ఆయనతోపాటు దళిత సేవా పరిరక్షణ (డీ యస్ పి) జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, మల్లవరపు సతీష్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని జోగంపేట గ్రామంలో హాస్టల్ విద్యార్థి మృతి చెందిన తర్వాత కూడా అధికారులు కళ్ళు తెరవకపోవడం దారుణమని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు ఆరోపించారు. విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, మార్చిన భవనంలో కూడా అంగన్వాడీ కేంద్రానికి ప్రైమరీ పాఠశాలకి, ఎస్సీ బాలుర వసతి గృహానికి ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉందనే విషయాన్ని ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.

రిజిస్ట్రేషన్లకు అంతరాయం

- లబ్ధిదారులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి -నక్కపల్లి:జగనన్న గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం భూ హక్కు కల్పిస్తూ చేపడుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సర్వర్ సమస్య తలెత్తడంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మండలంలోని 2754 మంది జగనన్న గృహాల లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇళ్లకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు అధికారులు గత కొద్ది రోజుల నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని పలు సచివాలయాల వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి విఆర్ఓ, డిజిటల్ అసిస్టెంట్‌లు రిజిస్ట్రేషన్ల పనిలో నిమగ్నమయ్యారు. కొన్ని గ్రామాల్లో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసేందుకు గాను సర్వర్ సక్రమంగా అందని కారణంగా మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కంప్యూటర్లు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. బుధవారం సర్వర్ పని చేయక పోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో లబ్ధిదారులు గంటల కొద్ది నిరీక్షించాల్సి వచ్చింది. ఇప్పటి వరకు సుమారుగా 1110 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు చేసారు . తరచూ సర్వర్ సమస్య తలెత్తడంతో రిజిస్ట్రేషన్ లకు అంతరాయం ఏర్పడుతుందని మండల పరిషత్ కార్యాలయ ఏవో సీతారామరాజు తెలిపారు.

నేడు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ధర్నా

ప్రజాశక్తి -సీలేరు :యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఏపీ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్ల సాధన కోసం గురువారం సాయంత్రం మూడు గంటలకు ఏపీ జెన్కో ఎస్ ఈ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు బి.లక్ష్మణ్ విష్ణుకుమార్ పేర్కొన్నారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, తెలంగాణ తరహాలో డైరెక్ట్ పేమెంట్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. స్థానిక జలవిద్యుత్ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్‌లో పనిచేస్తున్న 12 మంది కాంట్రాక్ట్ కార్మికులను కీస్ రేటు రద్దు చేసి మాన్ పవర్‌గా ఏపీ జెన్కో అధికారులు గుర్తించాలని కోరారు. 2022 పిఆర్‌సి ప్రకారం వేతనాలు సవరణ చేసి ఏరియర్స్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.

తహశీల్దారుకు జనసేన నేతల అభినందన

తహశీల్దారును అభినందిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి- విఆర్.పురం : విఆర్.పురం మండల తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ మౌలానా పాజిల్‌ను బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షులు మలకాల సాయికృష్ణ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కనుగుల శ్రీనివాసరెడ్డి బాగుల ప్రమీల, నాయకులు కెచ్చెల పోసిరెడ్డి, బాగుల అంజన్ రావు, పెట్టా నాగేంద్రబాబు, సాగర్, రేవు దుర్గా ప్రసాద్, కోట్ల రాజారెడ్డి, కే సాయిబాబు, పరంకుశం మణికంత, మిడియం దుర్గా ప్రసాద్, కుక్కునూరు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు రహదారికి మరమ్మతులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

రోడ్డు మరమ్మతులు చేయిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- విఆర్.పురం :భద్రాచలం నుండి కూనవరం మీదుగా రేఖపల్లి, చింతూరు వెళ్లే ప్రధాన రహదారిలో గోతులు, రాళ్లు తేలి అధ్వానంగా ఉందని ఇటీవల ప్రజాశక్తి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మార్గంలో బుధవారం మరమ్మతు చర్యలు చేపట్టారు. గోతులను పూడ్చారు. ఈ రోడ్డులో పెద్ద పెద్ద గోతుల వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు, రోడ్డుకు రెండూ వైపులా చెట్లు మూసుకొని ఉండడం, మలుపులు వద్ద వాహనాలు కనబడక అనేక ప్రమాదాలు జరిగిన విషయాలపై ప్రజాశక్తి కథనం ప్రచురించింది. దీంతో అధికారులు స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టడం పట్ల వాహనచోదకులు, ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

అధికారులకు సూచనలు చేస్తున్న సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

ప్రజాశక్తి-రంపచోడవరం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక తాసిల్దారు వారి కార్యాలయంలో సెక్టార్ల అధికారులు, బూత్ స్థాయి అధికారులతో ఆయన పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూతులలో మరుగుదొడ్లు, కరెంటు, రన్నింగ్ వాటర్ తదితర సౌకర్యాలు సిద్ధం చేయాలన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూతులను గుర్తించాలని సూచించారు. సెక్టార్ అధికారులు పోలింగ్ బూతులు పరిశీలించినప్పుడు ఫోటోలు తీసి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ఎ.కృష్ణజ్యోతి, డిప్యూటీ తాసిల్దారులు యన్‌వివి సత్యనారాయణ, బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరా బాయ్, టీ.లక్ష్మణ్, చెల్లాయమ్మ, మండల రివరింగ్ ఇన్స్పెక్టర్ యన్.వి.ష్ణున్ పాల్గొన్నారు.

అడ్డతీగల : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రతి పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ పి.నాగమణి తెలిపారు. బుధవారం స్థానిక తాసిల్దారు కార్యాలయంలో సెక్టార్ల అధికారులతో, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దారు తేజస్విని, సీనియర్ అసిస్టెంట్లు మోహన్, జూనియర్ అసిస్టెంట్, భాను ప్రకాష్, ఎంపీడీవో రంగారావు,ఈవోపీఆర్డి చిన్నబ్బాయి, సెక్టార్ అధికారులు, బూతు స్థాయి అధికారులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన ఎల్‌ఇడి వీధిలైట్లు ఏర్పాటు

ఎల్‌ఇడి వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని చిన్నయ్యపాలెం గ్రామంలో వీధిలైట్లు లేక చీకటిలో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఈడి వీధిలైట్లు ఏర్పాటు చేశారు. చిన్నయ్యపాలెంలో బుధవారం జడ్డంగి పంచాయతీ తెలుగుదేశం నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, మాజీ ప్రధాన కార్యదర్శి, వాసంశెట్టి గంగాధర్, తెలుగుయువత మండల అధ్యక్షుడు బారంగి అనుదీప్, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, సీనియర్ నాయకులు చెక్కా పండుబాబు, కంటపురెడ్డి వీరబాబు పాల్గొన్న ఈ సమావేశంలో చిన్నయ్యపాలెం ప్రజలు ఎదుర్కొంటున్న వీధిలైట్లు సమస్యను కార్యకర్తలు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో తాతారావ్ రూ25వేలు విలువ కల్గిన ఎల్.ఇ.డీ లైట్లు సమకూర్చగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బత్తుల లక్ష్మి, గూడెం చిన్నాలమ్మ, సాగిన చిన్నమ్ములు, తెడ్ల లక్ష్మి, తెడ్ల లోవరాజు,గూడెం ఎర్రయ్య, కోపూరి మల్లేశ్వరావు, గూడెం చెల్లారావు, జిగటాపు సాంబశివ, తెడ్ల అర్జున్, గూడెం బాల ప్రసాద్, మాడెం రాంబాబు,గూడెం లక్ష్మి, కొరకూటి చిన్నారావు, తంటికొండ చిన్నారావు, గూడెం కన్నయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యం, సేంద్రీయ వ్యవసాయంపై సదస్సు

సదస్సులో పాల్గొన్న గిరిజన రైతులు, మహిళలు

ప్రజాశక్తి-అడ్డతీగల : వై.రామవరం మండలం గుమ్మరిపాలెంలో లయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన 17వ జీవ వైవిధ్యం, సేంద్రియ వ్యవసాయం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుండి 260 మంది ఆదివాసీ రైతులు, పంచాయితీ సర్పంచులు, కొవ్వూరు అరటి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

అనంతరం పంటల జీవవైద్య ఎగ్జిబిషన్‌ని ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో చిరుధాన్యాలు, పప్పు దినుసులు, చిక్కుడు జాతి విత్తనాలు, దుంపల రకాలు, ఔషధ మొక్కల ప్రదర్శన జరిగింది. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో లయ సంస్థ ప్రతినిధులు కే కోటేశ్వరరావు, బుర్రి చక్రబాబు, ఆకుల పద్మావతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

రాజవొమ్మంగి ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 11కేవీ విద్యుత్ ఎంహెచ్ క్యూ ఫీడర్ సంబంధించి నేషనల్ హైవే పనులు జరుగుతున్న నేపథ్యంలో చెట్లను తొలగించే నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రాజవొమ్మంగి, అప్పలరాజుపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్ బుధవారం తెలిపారు. దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాడేరు ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాలలో

'గీతం' ఉచిత వైద్యశిబిరం

గిరిజనులకు ఆరోగ్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - మధురవాడ : అల్లూరి జిల్లాలోని మారుమూల గిరిగ్రామాల్లో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల, ఆసుపత్రి వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గీతం వైద్య కళాశాల సామాజిక వైద్య విభాగం డాక్టర్ ఆర్.రమణరావు నేతృత్వంలో విద్యార్థులు బృందాలుగా పాడేరు నుంచి దాదాపు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల గ్రామాలకు కాలినడకన కొండలు, గుట్టలను దాటి వెళ్లి, గిరిజన ప్రాంతంలో వారం రోజుల పాటు ఉండి వైద్య శిబిరాలను నిర్వహించారు. గిరిజనులకు వైద్య ఆరోగ్య సూచనలు చేశారు. వంజంగి, మత్స్యగుడం ప్రాంత గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ సూచనల మేరకు మారుమూల గిరిజన గ్రామాల్లో సేవాభావంతో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రమణరావు తెలిపారు. విద్యార్థుల సేవా భావాన్ని జిమ్‌సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు అభినందించారు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

లొంగిపోయిన మావోయిస్టుతో పోలీసు అధికార్లు

ప్రజాశక్తి-చింతూరు : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇద్దరు మావోయిస్టులు బుధవారం పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు. దబ్బకుంట కేఏయంయస్ మాజీ అధ్యక్షురాలుగా పనిచేసిన పోడియం రాజే, (మహిళ మావోయిస్టు), చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలో మిలీషియా సభ్యుడిగా పని చేసిన కొవ్వాసి బొల (పురుషుడు) ఇద్దరూ సుకుమాలోని డిప్యూటీ సూపరింటెండెంట్ ఉత్తం ప్రతాప్ సింగ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ వరుణ్ రాజ్ ఎదుట లొంగిపోయారు. ప్రభుత్వ అధికారులు , సిఆర్పిఎఫ్ అధికారులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షించి లొంగిపోయినట్లు వారు తెలిపారు.

పశు వైద్యశాలల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మండలంలోని పశువైద్యశాల్లో బుధవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి నరసింహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైయస్సార్ పశు బీమాపై ప్రతి పాడి రైతుకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆయన్ను సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ సూర్యనారాయణ మూర్తి, డాక్టర్ వీరేంద్ర, సత్యనారాయణ ఎల్ ఎస్ ఏ, ఎం చిన్నాలు దొర, విఏ పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణకు సత్కారం

రామకృష్ణను సత్కరిస్తున్న ఆదివాసీ నేతలు

ప్రజాశక్తి-చింతూరు : చింతూరు తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పండ రామకృష్ణ ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ నుండి జనవరి 26న అవార్డు అందుకున్న నేపథ్యంలో బుదవారం చింతూరు ఆదివాసి నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్రం సుబ్బయ్య, సరియం బుచ్చయ్య, బాడిశ బిక్షం దోర, సోయం దొర కృష్ణ, సరియం సీతారామయ్య, సరియం రవి తదితరులు పాల్గొన్నారు.